
# మన అంకుశం

అవినీతిపై అక్షర సమరం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 309 | మంగళవారం 9 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# రేపు అనంతలో 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సక్సెస్ సభ

ఘనంగా ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ప్రజల సమీకరణకు రవాణా ఏర్పాట్లు

సభకు హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



**(అంకుశం ప్రతినిధి, అనంతపురం, సెప్టెంబర్ 9):**

అనంతపురంలో బుధవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సూపర్ సిక్స్.. సూపర్ హిట్ రాష్ట్ర స్థాయి విజయోత్సవ సభ విజయవంతం చేసేందుకు కూటమి ప్రభుత్వ నేతలు, అధికారులు రాత్రిబవళ్లూ కష్టపడుతున్నారు. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్న దృష్ట్యా ఏర్పాట్లలో ఎక్కడా సమస్య లేకుండా చూసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కమిటీలను నియమించింది. దీనికి తోడు మంత్రులు, ఎమ్మెల్యేలు వారం రోజులుగా అనంతపురంలోనే మకాం వేసి ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీలేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సభా ప్రాంగణాన్ని పరిశీలించి పోలీసులకు అవసరమైన సూచనలు చేశబూరు. అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్, జేసీ శివనారాయణ శర్మ, ఇతర శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నిర్వహణను సమన్వయం చేసే బాధ్యత జేసీకి అప్పగించారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్ మొత్తం ఎస్పీ జగదీష్ చూస్తారు. ప్రోటోకాల్ విధులను డీఆర్ఓ, హెలిప్యాడ్‌ను ట్రాన్స్‌కో ఎస్ఈ, గుంతకల్లు ఆర్డీవో చూస్తారు. పార్కింగ్, కంట్రోల్ రూం, ప్రజావేదిక, రవాణా, ఫిర్యాదులు, పారిశుధ్యం తదితర పనులను అధికారులకు అప్పగించారు.
సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు.. - మిగతా2లో



## ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు


సీఎం చంద్రబాబును ఆహ్వానించిన అర్చకులు



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 9):**

దసరా మహోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం కారులు, అర్చకులు ఆహ్వానించారు. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా ఉత్సవాలకు రావాల్సిందిగా క్యాంప్ కార్యాలయంలో సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకులు సీఎంను ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, అర్చకులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి ఎంపికకు ఓటు హక్కు వినియోగించుకున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**అంకుశం ప్రతినిధి అమరావతి సెప్టెంబర్ 9**

దేశ రాజధాని న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ఎన్నిక కు సంబంధించి ఓటింగ్ జరిగింది ఈ ఓటింగ్లో దేశంలోని పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు ఢిల్లీలోని భారత పార్లమెంట్ ఆవరణలో మంగళవారం జరుగుతున్న భారత ఉపరాష్ట్రపతి ఎంపిక ఎన్నికల్లో , రాజ్యసభలో టీడీపీ పార్టీ ఎంపీ సానా సతీష్ బాబు క్యూలో నిలిచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం భారతదేశ బలానికి ప్రతీక అని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామిగా ఉండేందుకు నా ఓటు హక్కు వినియోగించుకోవడం గర్వంగా ఉందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు .



## ఏపీలో మూడు రోజులు వర్షాలు

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 9):**



ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఏపిలో మూడు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం. గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని సూచించారు. తీరం వెంబడి గంటకు 40 -60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు.

## ఏపీలో వృద్ధిరేటు రెండంకెల పురోగతి

గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు

10.50 శాతంగా వృద్ధి నమోదు

2025-26 తొలి త్రైమాసిక అంచనాలు సమర్పించిన రాష్ట్ర ప్రణాళిక శాఖ

సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 9)**

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. - మిగతా2లో




## సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు పటిష్ట భద్రత

ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా

అనంతలోనే డిజిపి హరీష్ కుమార్ గుప్తా సీనియర్ పోలీస్ అధికారులు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 9**

రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనలో ఎటువంటి లోపాలు లేకుండా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్నారు అనంతపురం నగరంలో లోనే ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా రెండు రోజులుగా ఉంటూ సభకు పోలీస్ శాఖ తరఫున పటిష్ట భద్రత ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దగ్గరుండి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పరిశీలిస్తున్నారు ఈనెల 10 వ తేదీన అనంతపురం ఇంద్రప్రస్థా మైదానంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభ నిర్వహించనున్నారు - మిగతా2లో

## ఎడ్యుకేషన్ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థుల సైన్స్ పరిజ్ఞానానికి నాంది



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 09:** రామచంద్రపురం పట్టణానికి చెందిన ఎస్. ఎం. టి.జిఎండి మోడరన్ ఐఐటి స్కూల్ విద్యార్థులు మంగళవారం ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ నిమిత్తం రాజమండ్రి, బొమ్మూరు, కడియం,ద్వారపూడి సందర్శించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... బొమ్మూరు పవర్ స్టేషన్ సందర్శన ద్వారా సైన్స్ పరిజ్ఞానాన్ని, గైట్ కళాశాల సందర్శన ద్వారా గణిత పరిజ్ఞానాన్ని, కడియం నర్సరీలు సందర్శన ద్వారా జీవశాస్త్ర పరిజ్ఞానాన్ని, ద్వారపూడి ఆలయాల సందర్శన ద్వారా ఆధ్యాత్మిక భావాన్ని విద్యార్థులు పొందాలనే ఉద్దేశంతో ఈ ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి.రావు మాట్లాడుతూ.... ఐఐటీ లెజెండ్ డాక్టర్ చుక్కారామయ్య మార్గదర్శకత్వంలో తమ విద్యాసంస్థల్లో ఐఐటీ కోర్సు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక కోర్సు వల్ల విద్యార్థి భవిష్యత్తులో ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పరీక్షల్లో ఉన్నతమైన ప్రతిభ చూపగలడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మోడరన్ హైస్కూల్ స్టాప్, ఐఐటీ సెక్షన్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 9:** రాజమండ్రికి చెందిన చిరంజీవి తలారీ హాశిత శ్రీ ఐశ్వర్య టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు మంగళవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు.


## సూపర్ సిక్స్ సభలో సేవ్ ఆర్డీటీపై మాట్లాడాలి

సీఎంకు వినతి పత్రం ఇవ్వకుండా అడ్డగింపులు అన్యాయం.సాకే హరి



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 9:** ఉమ్మడి జిల్లా పేద ప్రజలకు సకల సేవలు చేసిన ఆర్డీటీ గురించి సూపర్ సిక్స్ సభలో మాట్లాడాలని ఎస్సీ,ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొలికేక నాయకులు సాకే హరి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహానికి అఖిలపక్ష కమిటీ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. 1969 నుండి పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాల్లో సేవలందించిన ఆర్డీటీని రక్షించుకోవడం అందరి బాధ్యతన్నారు.ఆర్డీటీకి విదేశీ నిధులు రాకుండా అడ్డగించడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. వెనకబడిన వర్గాల్లో పేదరిక నిర్మూలన,సామాజిక చైతన్యం తీసుకురావడంలో మొదట పాత్ర ఆర్డీటీదే అన్నారు.పేద ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న ఆర్డీటీకి వెంటనే ఎఫ్,సి,ఆర్,ఏ మంజూరు చేయాలన్నారు.ఇప్పటికే పలు రకాలుగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమాలు చేస్తూ ఎంపీలు,మంత్రులకు ఆర్డీటీని కాపాడాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా విద్య,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించిన ఆర్డీటీ తరలిపోకుండా చూడాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఎస్సీ,ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొలికేక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేస్తామని జిల్లా కలెక్టర్,ఎస్పీ,మంత్రులను పదేపదే కోరినప్పటికీ ఆంక్షలు,అడ్డగింపులు నిర్లక్ష్యపు ధోరణి కనబరచడం బాధాకరమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా హాజరై జరుగుతున్న సూపర్ పిక్స్ సభలో ఉమ్మడి జిల్లా పేద ప్రజలకు అతి ముఖ్యమైన ఆర్డీటీ అంశంపై మాట్లాడాలని కోరుతున్నాం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడో సారి జిల్లాకు వస్తున్నారని వచ్చిన ప్రతిసారి ఆర్డీటీ విషయంపై వినతి పత్రం ఇస్తామంటే అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తూ అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు.రేపు జరిగే సూపర్ సిక్స్ సభ ప్రాంగణం దగ్గరకు శాంతియుతంగా వెళ్లి ఆర్డీటీని కాపాడాలని వినతి పత్రం ఇస్తామని ఇందుకు పోలీసులు ప్రభుత్వం సహకరించాలన్నారు.కార్యక్రమంలో నాయకులు కేపీ రాజు,సుగమంచి శ్రీనివాసులు,సాకే ముసలన్న,తాడిమర్రి శివన్న,సాకే గోవర్ధన్,రామకృష్ణ,రాకెట్ల సూర్యనారాయణ,కేశగాళ్ళ ప్రసాద్,శ్రీధర్,నరేంద్ర,అంకె హరి, జయరామ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి-సీఐ సురేష్




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 09:** విద్యార్థులంతా ఆర్థిక అక్షరాస్యతను కలిగి ఉండాలని మండపేట టౌన్ సీఐ డి. సురేష్ అన్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ పేరిట మండపేట అపోస్థలిక్ స్కూల్లో జరిగిన అవగాహన సదస్సు లో సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ డైరెక్టర్ వి. ఆంజనేయులు ఆధ్వర్యం లో ప్రాజెక్ట్ మేనేజర్ వి. అశోక్ కుమార్ పర్యవేక్షణ లో సాగిన ఈ వర్క్ షాప్ లో పలు విషయాలపై సీఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్లైన్ సైబర్ నేరాలు ఎలా జరుగుతాయో విద్యార్థులకు వివరించారు. అపరిచిత వ్యక్తులు, మెయిల్స్ నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు, ఓటిపి లకు ఎలా దూరంగా ఉండాలో వివరించి చెప్పారు. బ్యాంకు లావాదేవీలు ఎలా నిర్వహించాలో తెలియజేశారు. సమస్యలు ఏమైనా ఎదురైతే ఎవరికి పిర్యాదు చేయాలో తెలిపారు. పిర్యాదు ల పరిష్కారానికి అంబుడ్స్ మన్ ఎంత కీలకంగా పనిచేస్తుందో చెప్పారు. సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పీవీబీ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ ఎం. రాము నాయుడు, అపోస్తాలిక్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ పాల్, స్కూల్ ప్రిన్సిపాల్ దమయంతి, నిర్వాహక రిసోర్స్ పర్సన్ వై. బాబురావు, ఎన్. అనిల్, బి.సుమంత్, పి.వి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

## -మాజీ ఎంపీ చింతా,మాజీ ఎమ్మెల్యే చిర్ల

– కొత్తపేటలో అన్నదాత పోరు పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 09:** కూటమి పాలన నిర్లక్ష్యంతో రాష్ట్రంలోని రైతాంగాన్ని యూరియా కొరత తీవ్రంగా పట్టి పీడిస్తున్న కారణంగా, అన్నదాతలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తపేటలో డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన "అన్నదాత పోరు" కార్యక్రమంలో అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి చింతా అనురాధ గారు పాల్గొని, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు మరియు రైతులతో కలిసి ఆర్డీవో గారికి రైతు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా చింతా అనురాధ గారు మాట్లాడుతూ, బస్తా యూరియా కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి సర్వత్రా కనిపిస్తోందని, మరోవైపు కూటమి నేతల కనుసన్నల్లోనే పెద్ద ఎత్తున బ్లాక్ మార్కెట్ లో రూ. 300 అధికంగా చెల్లిస్తే తప్ప యూరియా లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితిని అడ్డం పెట్టుకుని పురుగుమందులు కొనుగోలు చేస్తేనే ఎరువులు విక్రయిస్తామంటూ వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారని, కృత్రిమంగా సృష్టించిన యూరియా కొరతను అడ్డం పెట్టుకుని కూటమి పార్టీలకు చెందిన పెద్దలే యూరియాను నల్లబజార్‌కు తరలిస్తూ, కోట్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని శ్రీమతి చింతా అనురాధ పేర్కొన్నారు. ఒక్క యూరియా ద్వారానే దాదాపు రూ.200 కోట్ల మేరకు అక్రమంగా రైతుల నుంచి కాజేసేందుకు కుట్ర జరుగుతోందని, యూరియా సమస్యతో రైతులు సతమతం అవుతుంటే సీఎం చంద్రబాబు రైతులను దారుణంగా అవమానిస్తూ బెదిరించడం మాత్రమే కాకుండా, అసలు సమస్యే లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని, రైతు సమస్యలను కూడా రాజకీయం చేస్తున్న కూటమి సర్కార్‌పై రైతులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని అనురాధ తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగ డిమాండ్లపై దిగి వచ్చేలా అన్నదాత పోరును మరింత ఉధృతం చేస్తామని, యూరియా బ్లాక్ మార్కెట్ ని అరికట్టి ఎమ్మార్పీ ధరలకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయడంతో పాటుగా, ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలని టమాట, ఉల్లి, చీనీ, బొప్పాయితో పాటు రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలని, వైయస్ఆర్‌సీపీ హయాంలో మాదిరిగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ శ్రీమతి చింతా అనురాధ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్ లు, ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# రక్త దానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండి

## – నాగేంద్ర ప్రసాద్, సి.ఐ ధర్మవరం



**అంకుశం ప్రతినిధి ధర్మవరం సెప్టెంబర్ 09:** ధర్మవరం పట్టణంలోని స్థానిక ఎల్పి సర్కిల్ శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ఏ.పీ.ఎస్.ఫ్ వారి ఆధ్వర్యంలో రజని హెల్పింగ్ హాండ్స్ రక్తబంధం వారి సౌజన్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్, అధ్యక్షత వహించగా ఏ.పీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.మల్లికార్జున, అడ్వకేట్ సుమలత, కేతా లోకేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణం సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రక్త దాన ఆవశ్యకతను విద్యార్థినులు, యువత తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరూ రక్త దానం చేయండి ప్రాణదాతలు కండి ఒకరు రక్త దానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ మీ బ్లడ్ గ్రూపును తెలుసుకోవాలన్నారు. రక్త బంధం ట్రస్టు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ మనిషి ప్రాణాన్ని కాపాడగల శక్తి డాక్టర్ దగ్గర ఉన్న మందుల్లో కాదు, మన దగ్గర ఉన్న రక్తంలో ఉంది. అందుకే రక్త దాత ప్రాణదాత తో సమానమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, మాట్లాడుతూ 12.5% హిమోగ్లోబిన్ కలిగి ఉన్న ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రక్త దానం చేయొచ్చని 250- 300 ఎం.ఎల్ రక్తాన్ని ఒకసారి ఇస్తే రెండు రోజులలో కొత్త రక్తం తయారవుతుందని, మనిషి తన జీవిత కాలంలో గరిష్టంగా 168 సార్లు రక్త దానం చేయొచ్చని, ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపు నిర్ధారణ చేసుకొని ప్రమాద సమయాలలో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అడ్వకేట్ సుమలత, మాట్లాడుతూ రక్తాన్ని ఎక్కడైనా ఫ్యాక్టరీలలో కృత్రిమంగా తయారు చేయలేమని, అది మనిషి నుండే లభిస్తుందని అందుకే రక్తదానం చాలా గొప్పదని తెలియజేశారు. ఏపీ.ఎస్.ఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి బండి శివ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు భాస్కర్, మెడికల్ ఆఫీసర్ నిఖిల్, ఆధ్వర్యంలో రక్త గ్రూపు నిర్ధారణ, రక్తదానం పై అవగాహన చేశారు. అనంతర రక్తదానం చేసిన దాతలకు 1లక్ష రూపాయలు ప్రమాద బీమాను, ప్రశంస పత్రాన్ని, మెమెంటో, సాలువలతో సత్కరించారు. రక్తదాతలకు పండ్ల రసాన్ని, బిస్కట్లు, పండ్లు, చిరు కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ సీఐ నాగేంద్రప్రసాద్, కళాశాల అధ్యాపకులు, అడ్వకేట్ సుమలత, బండి శివ, రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు కన్నా వెంకటేష్, కేతా లోకేష్, ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు పవన్ కుమార్, హరి, రాము, దినేష్, స్వామి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభకు పటిష్ట భద్రత

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్ర మంత్రులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులతో పాటు భారీగా ప్రజలు పాల్గొననున్నారు. ఈనేపథ్యంలో విజయోత్సవ సభకు విచ్చేసే ప్రతీ ఒక్కరికి భద్రతా చర్యలు పక్కాగా చేపట్టేలా డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు

సభాస్థలి, హెలీప్యాడ్, పార్కింగ్ స్థలాలు, తదితర ప్రదేశాలను అడిషనల్ డి.జి (లా అండ్ ఆర్డర్) ఎన్.మధుసూదన్ రెడ్డి గారితో కలసి డిజిపి ఈరోజు సందర్శించి భద్రతా ప్రమాణాలను లోతుగా చెక్ చేశారు. అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి మరియు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేపట్టనున్న బందోబస్తు చర్యలను డిజిపి గారికి వివరించారు. ఆపరేషన్స్ ఐజిపి సి.హెచ్ శ్రీకాంత్ తో పాటు డీఐజీలు సత్య యేసు బాబు పకీరప్ప అంబు రాజన్ అమ్మిరెడ్డి తదితర సీనియర్ కోయ ప్రవీణ్ కర్నూల్ రేంజ్ డీఐజీపలువురు సీనియర్ పోలీసు ఉన్నతాధికారులు వెంట వెళ్లారు.

## రేపు అనంతలో 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సక్సెస్ సభ

-మొదటిపేజీ తరువాయి

సభ నిర్వహణ ఏర్పాట్లను మంగళవారం మంత్రులు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్య కుమార్ యాదవ్, ఎస్. సవిత, మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర తెలుగుదేశం అధ్యక్షులు పల్ల శ్రీనివాసులు, మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్,రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ మరియు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు వెంకటశివుడు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు ముఖ్య నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**సీఎం పర్యటన ఇలా..**

మధ్యాహ్నం 12 గంటలకు సీఎం చంద్రబాబు ఉండవల్లిలో ఉన్న తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 1.30 గంటలకు అనంతపురం చేరుకుంటారు. తర్వాత 10 నిమిషాలు ప్రజలు, నాయకుల నుంచి విజ్ఞప్తులను స్వీకరిస్తారు. అనంతరం 1.45 గంటలకు శ్రీనగర్ కాలనీ ముత్యాలరెడ్డి లేవుట్‌లో ఏర్పాటు చేసిన సభకు హాజరవుతారు. తిరిగి సాయంత్రం 4.35 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి విజయవాడ వెళ్తారు.

## ఏపీలో వృద్ధిరేటు రెండంకెల పురోగతి

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025%-%26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వద్ధిపై సంతప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వద్ధి సాధనకు కషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు. సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వద్ధికి అవకాశం ఉందన్నారు. వద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వద్ధి కనిపిస్తోందని తెలిపారు.

## శ్రీనివాస కల్యాణం పేరుతో అనధికార శ్రీనివాస కల్యాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు - టిటిడి

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 9** విదేశాలలో శ్రీనివాస కల్యాణం పేరుతో అనధికార నకిలీ శ్రీనివాస కల్యాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంగళవారం టిటిడి హెచ్చరించింది. యూకే లోని శ్రీ అద్వైత సేవా సమితి పేరుతో ఓ సంస్థ 06.09.2025వ తేదీన యూనైటెడ్ కింగ్డమ్ లోని %వాశ్రీశీబస్త్రష్ట వాూ 1 3 వాఔ% వద్ద %వాఱఅస్త్రష్ట ఞఖఎష్ట్రు వాశ్రీశీబస్త్రష్ట వాజూశీతీం జవత్‌తీవ%లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన పత్రికను వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ చేశారు. సదరు శ్రీనివాస కల్యాణ మహోత్సవం కార్యక్రమానికి ఏపీఎన్ఆర్టీఎస్ నుండి ఎలాంటి అనుమతి లేదు, టిటిడి కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. అయినప్పటికీ ఆహ్వాన పత్రికలో టిటిడికి చెందిన లోగోను వాడారు.

## పాక్ వంకర బుద్ధి..
## ప్రధాని, ఆర్మీ చీఫ్ మధ్య వైరం అంటూ ఫేక్ ప్రచారం

**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పెద్దఎత్తున ఫేక్ ప్రచారానికి తెరలేపిన పాకిస్థాన్.. దాన్ని ఇంకా కొనసాగిస్తోంది. సామాజిక మాధ్యమాల వేదికగా భారత్‌పై విషం చిమ్ముతోంది. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని అనుకూల ఎక్స్ హ్యాండిళ్ల నుంచి ఒకేతరహా ప్రచారం చేయిస్తోంది. దీన్ని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ సమర్థంగా తిప్పికొట్టింది. భారత ప్రధాని నరేంద్రమోదీ, భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదిల మధ్య చెడిందంటూ ఓ కల్పిత ప్రచారానికి పాక్ తెరతీసింది. యుద్ధ సామగ్రిని అప్‌గ్రేడ్ చేయకుండా పాక్‌తో వివాదం పెట్టుకోవడం భారత ఆర్మీకి ఏమాత్రం ఇష్టం లేదనేది ఆ పోస్టుల సారాంశం. ఒకేతరహా సందేశం వేర్వేరు అకౌంట్ల నుంచి రావడంతో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం అప్రమత్తమైంది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్న ఈ సమాచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టంచేసింది. ఇలాంటి అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలంటూ పౌరులకు సూచించింది.

## ఆశ లేకపోతే.. జీవితమే లేదు

కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో అధికార మార్పిడి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. ఈ మేరకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆశ లేకపోతే.. జీవితమే లేదని, కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందంటూ పేర్కొన్నారు. ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2025 సదస్సులో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'కాంగ్రెస్ ప్రభుత్వంలోని రెండో సగభాగం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారా..?' అన్న ప్రశ్న ఆయనకు ఎదురైంది. దీనికి డీకే స్పందిస్తూ.. 'నేను దీనికి సమాధానం చెప్పలేను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది. ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతో జీవించాలి. ఆశ లేకపోతే.. జీవితమే లేదు' అంటూ చెప్పుకొచ్చారు. సీఎం మార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండ్‌దేనని తెలిపారు. హైకమాండ్ నిర్ణయం, ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని చెప్పారు. హైకమాండ్ ఏం నిర్ణయిస్తే.. దాన్ని అంగీకరిస్తామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

## హిమాచల్‌లో వరదలు..
## రూ.1500 కోట్ల తక్షణ సాయం

**ఇంటర్నెట్ డెస్క్:** భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు వైసీపీ వారు వస్తారు





**- ఆత్మకూరు మండల టీడీపీ సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- ప్రకాష్ రెడ్డి సొంత మండలం నుంచే అధికంగా జనం వస్తారన్న పరిశీలకులు**

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 9:** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా జరుగుతున్న సభకు రాప్తాడు నియోజకవర్గం నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలకతీతంగా వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు సైతం ఈ సమావేశానికి వస్తారని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారుఅనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు టీడీపీ సానుభూతిపరులే కాకుండా సామాన్య ప్రజలు, వైసీపీ వారు కూడా హాజరై విజయవంతం చేస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈనెల 10న అనంతపురంలో జరగబోయే విజయోత్సవ సభకు సంబంధించి ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. మండలం నుంచి ఎంత మంది వస్తారు.. వారి రవాణా సౌకర్యం, భోజనం వంటి వాటి మీద చర్చించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సుబ్బారెడ్డి, కృష్ణమ్మ కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సొంత మండలంలోనే గడిచిన ఎన్నికల్లో భారీ మెజార్టీ వచ్చిందని.. ఇప్పుడు అదే ఉత్సాహంతో సభను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఈ మండలం నుంచి కూడా ఎక్కువ మంది హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు, కార్యకర్తలు చాలా బలంగా పని చేస్తున్నారని.. బుధవారం నాటి సభకు జనాల్ని తీసుకొచ్చే బాధ్యత కూడా వారే తీసుకోవాలన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు మనం హామీలు ఇస్తుంటే.. ఇవెక్కడ అమలు చేస్తారని వైసీపీ నాయకులు ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మన పార్టీ వారికంటే వారికే ఎక్కువగా పథకాలు వస్తున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించి పథకాలు రాకుండా చేశారన్నారు. కానీ మనం అలాంటి పనులు చేయలేదన్నారు. అందుకే ఈ రోజు వైసీపీ సానుభూతిపరులు కూడా మన పాలన పై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పథకాల అమలులో పార్టీలు చూడలేదు కాబట్టి.. వారు కూడా సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటున్నారన్నారు. అందుకే బుధవారం నాటి సభకు వారు కూడా తరలివస్తారన్నారు. ఎన్నికల్లో మహిళలు నా కోసం ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగారని.. ఇప్పుడు హామీలు అమలు తర్వాత గర్వంగా మరోసారి ఇళ్ల వద్దకు వెళ్లి ఆహ్వానిస్తుంటే మహిళల నుంచి మంత్రి స్పందన వస్తోందన్నారు. ఆత్మకూరు మండలంలో మనం చేసిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలు కళ్ల ముందే కనిపిస్తున్నాయన్నారు. పార్టీ నాయకులు అధికారుల మీద భారం వేయకుండా ప్రతి గ్రామం నుంచి తరలివచ్చే ప్రజల బాధ్యతలు మీరే తీసుకోవాలని నాయకులకు సూచించారు. రాప్తాడు నియోజకవర్గం సత్తా చూపించే విధంగా ఈ సభకు రావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు....

# రైతులను దగా చేసిన ప్రభుత్వం







**- అనంతలో హోరెత్తిన 'అన్నదాత పోరు'లి**

**- భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు**

**- అనంత ఆర్డిఓ కి వినతి**

**అంకుశం ప్రతినిధి అనంతపురం: సెప్టెంబర్ 9 :**రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి రైతులను మోసం చేశారని తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులను వెన్నుపోటు పొడిచారని అనంతపురం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి ధ్వజమెత్తారు రైతులు యూరియా ఇన్పుట్ సబ్సిడీ లాంటి అనేక సమస్యలతో ఇబ్బంది పడుతుంటే జిల్లాలో పాలకులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని అనంత ధ్వజమెత్తారు మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల గోడు పట్టించుకునే నాథుడే లేడని రైతుల ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని రైతులను వెంటనే ఆదుకోవాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. రైతాంగం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనంతపురంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 'అన్నదాత పోరు'.. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి, ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ.భారీగా తరలివచ్చిన అన్నదాతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్ క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగిన ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం వద్ద రైతులు, వైసీపీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, శింగనమల సమన్వయకర్త శైలజానాథ్, తాడిపత్రి సమన్వయకర్త పెద్దారెడ్డి, రాప్తాడు సమన్వయకర్త ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఇతర ప్రజాప్రతినిధులు యూరియా కొరతతో పాటు రైతు సమస్యలు పరిష్కరించాలని ఆర్డీఓ కేశవనాయుడుకు వినతిపత్రం.

## ఫెర్టిలైజర్ దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విస్తృత తనిఖీలు





**అంకుశం ప్రతినిధి అనంతపురం సెప్టెంబర్ 09:** అనంతపురము ఉమ్మడి జిల్లా విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ ఆఫీసర్ వై.బి.పి.టి.ఏ. ప్రసాద్ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం, చెన్నేకొత్తపల్లి మండలంలో ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించడమైనది. ఇందులో భాగముగా 5 ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో రెండు ఎరువు దుకానంలో భౌతిక నిలువలు, ఈ పాస్ మిషన్ లో వున్న నిలువలతో పోల్చి చూసినపుడు స్వల్ప వ్యత్యాసాలు గుర్తించడం జరిగిందని రూ.0.48 లక్షల విలువ గల వివిధ రకముల 1.50 ఎమ్టిఎస్ ఎరువులను తాత్కాలికంగా అమ్మకం నిలుపుదల చేయమని సంబంధిత వ్యవసాయాధి కారుల ద్వారా నోటిసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. యూరియాను కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మడం, స్టాకు వున్నా నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేసి రైతులకు ఇబ్బందులు గురిచేసిన ఎడలా సంబదిత బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోబడును అని ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి వై.బి.పి.టీ.ఏ. ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎం.నాగభూషణం వ్యవసాయ అధికారి జే. వాసు ప్రకాష్, ఎస్.ఐ గోపాలుడు విజిలెన్సు సిబ్బంది మరియు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కోటపాడులో డయేరియా పేషెంట్లను పరామర్శించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 09:** రంగంపేట మండలం కోటపాడులో డయేరియా పేషెంట్లను పరామర్శించి, సకాలంలో రోగులకు సరైన సమయంలో వైద్య సేవలు అందించిన రంగంపేట PHC వైద్యులను, DMHO, డిప్యూటీ DMHO, ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్ లను అభినందించి,గ్రామాలలో ఇంకా ఏమైనా వైరల్ ఫీవర్స్ వస్తున్నాయ అనేదానిపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... రంగంపేట మండలం కోటపాడు గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులు వైద్యశాఖ అధికారులకు సమాచారం అందివ్వడంలో గత రెండు రోజులుగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి ఎవరైతే అనారోగ్యంకి గురైన వారికి పూర్తి చికిత్స అందించడం, దానికి సంబంధిత వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. గ్రామంలో ఏదైతే వైరల్ ఫీవర్స్ ఉన్నదో జిల్లా యంత్రాంగం సకాలంలో స్పందించి స్థానిక రంగంపేట పీహెచ్సీ అధికారులు, మెడికల్ సిబ్బంది అందరూ ఇక్కడ రెండు రోజులు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి పరిస్థితి అదుపులోకి తీసుకురావడం జరిగింది. ఇక్కడి వాటర్ లో ఏమైనా ఇబ్బంది ఉందా అనేది రేపటికి రిపోర్ట్స్ రావడం జరుగుతుంది. ఏది ఏమైనా సకాలంలో అందరూ స్పందించడం వలన ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యాధి ప్రభావాన్ని అదుపులోకి తీసుకురావడం జరిగింది. దానికి ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారులు, స్థానిక రంగంపేట పీహెచ్సీ వైద్య అధికారులు అందరికీ హృదయపూర్వకంగా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గ్రామంలోని పరిస్థితులను గుర్తించి ఈ సమస్యని అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన, కూటమి నాయకులు సకాలంలో గుర్తించి చెప్పడం, వైద్య అధికారులు కూడా అప్రమత్తమవ్వడం జరిగింది. వారందరికీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

ఈ మధ్యకాలంలో చూస్తున్నాం రంగంపేట మండలంలో ఇది మూడోసారి. మూడుసార్లు కూడా వైద్య అధికారులు అప్రమత్తమై మెడికల్ క్యాంప్ లు నిర్వహించడం ద్వారా, అదే విధంగా ఇటీవల కాలంలో ప్రతి గ్రామంలో కూడా జ్వరాలు ఎక్కువగా ఉండడం జరిగింది, వాతావరణం మార్పులు వీటన్నిటిలో కూడా జ్వరాలకు సంబంధించిన కూడా పీహెచ్సీ స్థాయిలో పనిచేస్తూ సకాలంలో మందులు ఇస్తూ, వైద్యంతో కూడిన చికిత్స అందిస్తూ సకాలంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

ఇవాళ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా అందరికీ ఆరోగ్యం అందించాలి గతంలో లేనివిధంగా ఇవాళ ఆరోగ్య కేంద్రాలు గాని, పిహెచ్సి గాని, ఏరియా హాస్పిటల్ గానీ అన్ని విధాలుగా బలోపేతం చేసి సమాజానికి వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతోంది. కోటపాడు గ్రామంలో ఈ సందర్భంగా వైద్య సంబంధిత సమస్యల గురించి అప్రమత్తం అవ్వడం కోసం స్పందించిన కూటమి నాయకులకు, పంచాయితీ అధికారులకు,పిహెచ్సి వైద్య సిబ్బంది అందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ,వైద్యులు, సిబ్బంది, రంగంపేట మండల, కోటపాడు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో వినయం, విధేయత ఉన్న నాయకుడు అశోక్ గజపతిరాజు


**- పామూరు టిడిపి శ్రేణులు**



**కనిగిరి సెప్టెంబర్ 9 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి శ్రేణులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, కౌలూరి ఖాజా రహమతుల్లా, షేక్ ఫత్తు మస్తాన్, డివి పాలెం చిన్న హజరత్, అస్లీమ్ గోవాలోని రాజ్ భవన్ లో గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అశోక్ గజపతిరాజు అని, రాజవంశానికి చెందిన వ్యక్తి అయినా పేదల గుండెచప్పుడు తెలిసిన వ్యక్తి అని, సంపన్న కుటుంబంలో పుట్టిన ప్రజల సమస్యలపై స్పందించే మనసున్న మహారాజు అని, దాతృత్వానికి పెట్టింది పేరు అని,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావు పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీలో చేరి ఏడుసార్లు శాసనసభ్యునిగా, విజయనగరం నుండి 16వ లోక్ సభ సభ్యునిగా ఎన్నికై కేంద్ర పౌరవిమాన శాఖామాత్యులుగా సేవలందించారని, పార్టీలో విధేయతతో ఉంటూఎన్టీఆర్ క్యాబినెట్లో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్లో ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రిగా, రెవెన్యూ మంత్రిగా పనిచేసిన ఘనత అశోక గజపతి రాజుదేనని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించి ప్రస్తుతం గోవా రాష్ట్రానికి 20వ గవర్నర్ గా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాలి

**- ఆధ్యాత్మికవేత్త గౌరీ శంకర్ గురూజీ**



నిమ్మరాజు దంపతులను సత్కరిస్తున్న బ్రహ్మశ్రీ డా.గౌరీ శంకర్ గురూజీ

**అంకుశం ప్రతినిధి గుంటూరు, సెప్టెంబర్ 9:** తెలుగు రాష్ట్రంలోనిప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలను పెంచి, తద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ మహా విద్య ఉపాసకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ పి.వి.గౌరీ శంకర్ గురూజీ పిలుపిచ్చారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన గురు పూజా మహోత్సవాలను పురస్కరించుకుని గురూజీ గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు దంపతులను శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. నిమ్మరాజు గడచిన 45 ఏళ్లుగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని అటు సమాజ శ్రేయస్సుకు, ఇటు యూనియన్ నేతగా సహచర జర్నలిస్టు మిత్రుల సంక్షేమానికి తనవంతుగా పాటుపడుతున్నారని ప్రశంసించారు. అదే బాటలో అందరూ తమవంతు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. నిమ్మరాజు స్పందిస్తూ.. గౌరీ శంకర్ గురూజీ కుటుంబంతో తనకు నాలుగు దశాబ్దాల సాన్నిహిత్యం వుందని సంతోషం వ్యక్తపరిచారు. రెండు దశాబ్దాల పాటు ఆయన ఆంధ్రభూమి దినపత్రికలో కల్చరల్ రిపోర్టర్ గా చక్కగా పనిచేశారని గుర్తుచేస్తూ, విద్యార్థి దశ నుంచే ఆయనలో ఆధ్యాత్మిక చింతన మెండుగా వుండేదని

## యోగా గురువు రామ్ దేవ్ బాబా, కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్

**- విజయవాడ ఉత్సవ్ గురించి వివరించిన ఎంపీ కేశినేని శివనాథ్**



**అంకుశం ప్రతినిధి అమరావతి సెప్టెంబర్ 9:** ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో ఎంపీ కేశినేని శివనాథ్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, యోగా గురువు రామ్ దేవ్ బాబా మంగళవారం యాదృచ్ఛికంగా ఒకరినొకరు కలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ సాంస్కృతిక వైభవం దేశమంతా చాటిచెప్పేలా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ గురించి రామ్ దేవ్ బాబా కు వివరించి విజయవాడ ఉత్సవ్ కు రావాల్సిందిగా ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. రామ్ దేవ్ బాబా సానుకూలంగా స్పందించటమే కాకుండా...విజయవాడ ఉత్సవ్ జరిగే ఆ 11 రోజుల్లో ఒక రోజు తప్పకుండా వస్తానన్నారు. యోగా గురువు రామ్ దేవ్ బాబా కి ఎంపీ కేశినేని శివనాథ్ సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ ఉత్సవ్ సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే దసరా మహోత్సవాలకు మరింత వన్నె తచ్చే విధంగా సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మికత కలిసి పర్యాటకులతో పాటు భక్తులు, ప్రజలను అలరించే విధంగా విజయవాడ ఉత్సవ్ వుంటుందని వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ ఉత్సవ్ గురించి వివరించిన అంశాలను రామ్ దేవ్ బాబా చాలా ఆసక్తిగా ఆలకించారు.

## ఉప రాష్ట్రపతి ఎంపికకు ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**అంకుశం న్యూస్ కర్నూల్ సెప్టెంబర్ 9:** ఢిల్లీలోని భారత పార్లమెంట్ ఆవరణలో మంగళవారం జరుగుతున్న భారత ఉపరాష్ట్రపతి ఎంపిక ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి క్యూలో నిలిచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం భారతదేశ బలానికి ప్రతీక అని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామిగా ఉండేందుకు నా ఓటు హక్కు వినియోగించుకోవడం గర్వంగా ఉందని ఆమె చెప్పారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు



**.పోరుమామిళ్ల, సెప్టెంబర్ 09( అంకుశం పత్రిక):** గైనకాలజిస్ట్ డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ప్రధానమంత్రి మాతృ శిశు సంక్షేమ పథకం క్రింద ప్రతి నెలా ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఓ నాగలక్ష్మి, హెడ్ నర్స్ సరోజమ్మ, ఏఎన్ ఎమ్ లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటనలో లోపాలు ఉండకూడదు

- : రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మొబిలైజేషన్ ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ





**అంకుశం న్యూస్‌అనంతపురం, సెప్టెంబర్ 09 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో రేపు సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న సభలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆదేశించారుఅనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో డిఆర్డిఏ, డ్వామా శాఖల అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మొబిలైజేషన్ ప్రణాళిక శక్తివంతంగా, పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల నుంచి సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో పాల్గొనేందుకు అత్యంత భారీస్థాయిలో ప్రజలు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా ప్రణాళికను గూగుల్ షీట్ లో ఎక్కించాలన్నారు. మధ్యాహ్నం నుంచి ఫోన్ చేసి మీ గ్రామాలకు బస్సు చేరిందా, బుధవారం ఎన్ని గంటలకు బయలుదేరుతారు, కార్యక్రమం వద్ద జాగ్రత్తగా ప్రజలను దింపడం, మధ్యాహ్నానికి చేరుకోవడం తిరిగి ఎప్పటికి వారి స్వస్థలాలకు వెళ్తారు అనే వివరాలను ముందుగానే తెలుసుకోవాలన్నారు. మండలాల వారిగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందులో ఏపీఎం, ఏపీవోలు, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని యాడ్ చేసి ఎప్పటికప్పుడు మానిటర్ చేసేలా చూడాలని, ఈ విషయమై డ్వామా పిడి పూర్తిగా మానిటర్ చేయాలన్నారు. ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ.మలోల, డిఆర్డిఏ పిడి శైలజ, డ్వామా పీడీ సలీం బాషా, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో సమగ్రాభివృద్ధి

- రేపు అనంతలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు విజయోత్సవ సభను జయప్రదం చేయండి .
- పుట్టపర్తి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో వేలాదిగా తరలిరావాలి
- పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి సెప్టెంబర్09 :**గత ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పుల్లో కూరుకుపోయి ఉపిరి అందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆక్సిజన్ అందిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు మార్కెట్ యార్డ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కొత్త చెరువు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు అప్ప కొండప్ప గారి హరిప్రసాద్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి ఈ రాష్ట్రాన్ని ఐసీయూ లోకి నేట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కొనసాగుతోందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 90% అమలు చేశామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలపడానికి అనంతపురంలో నిర్వహించిన విజయోత్సవ సభ కు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. . పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ ,డైరెక్టర్లు లక్ష్మీదేవి, ముసలత్ అహమ్మద్ నిదర్శనం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్, కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్ ,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, కూటమి పార్టీల టీడీపీ,జన సేన,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అన్నదాతలతో దద్దరిల్లిన పెనుకొండ..

- వైయస్సార్సీపీకి అండగా రైతన్నలు...
- ప్రభుత్వ నిరంకుశపాలనక చరమగీతం
- మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్





**అంకుశం న్యూస్ పెనుగొండ సెప్టెంబర్ 9 :**రాష్ట్రంలో అన్నదాతల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఇది దుర్మార్గమైన చర్య అని రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని యూరియాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వైయస్సార్సీపి సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "అన్నదాత పోరు" కార్యక్రమం నిర్వహించిన శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ అన్నారు. పెనుకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు రైతన్నలతో కలిసి జడలు విప్పిన యూరియా, ఎరువుల బ్లాక్ మార్కెట్ లు కూల్చాలంటూ భారీ ర్యాలీగా వెళ్లి ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేసిన శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ హిందూపురం సమన్వయకర్త కురుబ దీపిక , మడకశిర సమన్వయకర్త ఈరలకప్ప ఇతర నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషశ్రీ చరణ్ .రాష్ట్రంలో యూరియా కోసం, ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మొద్దునిద్రపోతోంది.. ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి YSRCP ఆధ్వర్యంలో 9న రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఓలకు వినతిపత్రాలిచ్చే కార్యక్రమం చేపట్టాం.. రైతులు సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు గానీ, వ్యవసాయ మంత్రిగా అచ్చెన్నాయుడుకు గానీ ఏ మాత్రం చీమకుట్టినట్టయినా లేదు. రైతులు క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చెన్నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగేందుకు అర్హుడేనా? రైతులు ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తుకు రావడం దౌర్భాగ్యం.. అని ఉషాశ్రీ చరన్ ఆవేదన వ్యక్తం చేశారు

రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా సహా ఎరువుల కొరత లేకుండా చూడాలి.. అని మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ కోరారు.లిరైతుల చెంతకే వాటిని చేర్చాలి. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి. ఎరువులను పక్కదోవ పట్టలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. సహా పంటలకు గిట్టుబాటు ధర అందించాలి. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలి. అని ఉషశ్రీ చరణ్ అన్నారు.

వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని వైయస్సార్ సీపీ డిమాండ్ చేస్తోంది.. ఈ కార్యక్రమంలో పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల రైతులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఎ ను రెన్యూవల్ చెయ్యాలి

## - ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, అనంతపురం





**అంకుశం ప్రతినిధి అనంతపురం సెప్టెంబర్ 09:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం బార్ అసోసియేషన్ హాల్ నందు ఈ రోజు ఉదయం పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర నాయకులు సూర్యచంద్ర యాదవ్, జిల్లా కార్యదర్శి సతీష్, అధ్యక్షులు వీరు యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు అత్యంత ప్రాధాన్యమైన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) కు సంబంధించిన ఎఫ్.సి.ఆర్.ఏ రీన్యువల్ అంశంపై కూటమి ప్రభుత్వ వైఖరిని రేపటి మీటింగ్‌లో స్పష్టంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది అన్నారు. కరువు నుండి అనంతపురం జిల్లా ప్రజలను అనేక విధలుగా ఆదుకున్న ఆర్డీటీ సంస్థను కాపాడుకుందామని మన అభివృద్ధి కోసం నిలబడ్డ ఆర్డీటీ సంస్థను కాపాడటంలో రాజకీయాలకు, కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకురావాలని అన్నారు 1969లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించబడిన ఆర్డిటి సంస్థ, తెలుగు రాష్ట్రాలలో లక్షలాది కుటుంబాలకు ఇప్పటివరకు లబ్ధి చేకూర్చింది. ప్రస్తుతం: 3,000 మంది ఉద్యోగులను నేరుగా నియమించుకొని, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల 3,500 గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్య, వైద్య సేవలు, క్రీడలు, మహిళా ఉపాధి, పర్యావరణ సంరక్షణ, గృహనిర్మాణం, పేద రైతులకు పండ్ల తోటలు, వికలాంగులకు సహకారం వంటి అనేక రంగాలలో అపారమైన సేవలను నేటికి అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఈ సంస్థకు అవసరమైన విదేశీ నిధుల ఎఫ్.సి.ఆర్.ఎ రీన్యువల్ మంజూరు చేస్తోంది. కానీ, గత సంవత్సరం నుండి దానిని పెండింగ్‌లో ఉంచడం వలన ఆర్డీటీ చేపట్టే అన్ని సేవా కార్యక్రమాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు.

అందువల్ల, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఎ రీన్యువల్ చేపట్టాలని ఐలు గట్టిగా డిమాండ్ చేస్తోందని. రేపు స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఈ ఉద్యమంలో ఆర్డీటీ పట్ల ప్రేమ కలిగినవారిని మరియు ఆర్డీటీ ద్వారా లబ్ధి పొందినవారు, పేదరికంలో ఉన్న తెలుగు ప్రజల అభివృద్ధి కోసం ఆరాటపడే ప్రతి ఒక్కరిని కలిసి భాగస్వామ్యం చేసుకొని పెద్ద ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ పత్రికా సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, నాగరాజు, మలేష్ గౌడ్, జిల్లా నాయకులు అశోక్ లక్ష్మణ్, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడాకారులు విజయంతో తిరిగి రావాలి



**రాప్తాడు, అంకుశం న్యూస్, సెప్టెంబర్ 9:** విశాఖపట్నం జిల్లాలోని మాకవరం జడ్పీ హైస్కూల్ లో ఈనెల 26, 27, 28 తేదీల్లో జరగనున్న ఏపీ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ క్రీడా పోటీల్లో పాల్గొని విజయంతో తిరిగి రావాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డి.గాయత్రి జిల్లా కార్యదర్శి సి. గంగమ్మ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం ఆర్డిటి స్టేడియంలో గత వారం రోజులుగా శిక్షణ పొందిన క్రీడాకారుల్లో బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసం, ఏకాగ్రత అలవడుతుందన్నారు. ఇందులో భాగంగా క్రీడాకారులకు సాఫ్టబాల్ కిట్లు, డ్రెస్సులు అందజేశారు. కార్యక్రమంలో సాఫ్ట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర సీఈఓ సి. వెంకటేశ్, పీడీలు రామకృష్ణ, పక్కీరప్ప, రమేష్, చంద్ర, జయలక్ష్మి, వరుణ్, అశోక్, సంజీవరాయుడు, ఓబులేష్, సూర్యనారాయణమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం





**రాప్తాడు, అంకుశం న్యూస్, సెప్టెంబర్ 9:** సమాజంలో ఎక్కడోచోట నిత్యం డ్రగ్స్ మూలాలు కనబడుతూ, వాటికి యువత బానిసై జీవితాలను చెడగొట్టుకుంటున్నారని దానికి స్వస్తి పలుకుదామని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వి.బి.ఆర్. శర్మ, చైర్మన్ బీ. వి. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీలో మంగళవారం డ్రగ్స్‌కు నో చెబుదాం అనే చైతన్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తరహా అవగాహన కార్యక్రమాలు యువతలో మానసిక ఆరోగ్యం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ముఖ్య అతిథిగా ఈగల్ సెల్‌కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ బి. హనుమంతు హాజరై మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తుందన్నారు. కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజం కలిసి డ్రగ్స్ ను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, ఆరోగ్యకరమైన, సుఖమయమైన జీవితం వైపు అడుగులు వేయాలని సూచించారు. కళాశాల ఎం.డి. వెన్నపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. విష్ణు వర్ధన్ మాట్లాడుతూ వారు విద్యార్థులకు మంచి నైతిక విలువలు, క్రమశిక్షణ, సమాజానికి బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ ఏ. చంద్రబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోరుబాటకు పోటెత్తిన రైతన్నలు-అన్నదాతకు అడుగుఅడుగునా ప్రభుత్వ అడ్డంకులే

మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరింపు

ఆర్డీఓ కార్యాలయానికి వెళ్తున్న నేతలను అడ్డుకున్న పోలీసులు

రహదారిపైనే బైటాయించి నిరసన కొనసాగించిన వైయస్ఆర్సీపీ నాయకులు





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 09:** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో వైయస్ఆర్సీపీ "అన్నదాత పోరు బాట" కార్యక్రమానికి అడుగు అడుగున అడ్డంకులు యూరియా సమస్యపై రైతుల పక్షాన వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాత పోరుబాట కార్యక్రమానికి ప్రభుత్వం అడ్డంకులు సృష్టించింది. రాజమండ్రిలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంటి వద్దనే పోలీసులు బారికేడ్లు వేసి నేతలను ఆపేశారు. ఆర్డీఓ కార్యాలయానికి వెళ్తున్న మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ, అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మేడా గురుదత్ ప్రసాద్, షర్మిలా రెడ్డి తో పాటు పలువురు వైయస్ఆర్సీపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వైయస్ఆర్సీపీ నాయకులు రహదారిపైనే బైటాయించి నిరసనను కొనసాగించారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రిలో ఉంచుకోలేం

- అడ్మిట్ చేసుకొని అన్ని టెస్టులు చేశాం
- ఆక్సిజన్ సిలిండర్లకు కొదవలేదు
- డాక్టర్ల మీద దుష్ప్రచారం తగదు
- డాక్టర్ రవి కుమార్



**.పోరుమామిళ్ల, సెప్టెంబర్ 09(అంకుశం పత్రిక):** రోగిని అర్ధరాత్రి ఆసుపత్రికి తీసుకు వచ్చిన వెంటనే అడ్మిట్ చేసుకొని బీపీ, రక్త పరీక్షలు, షుగర్ లాంటి టెస్టులు చేసి చికిత్స అందించామని డాక్టర్ రవి కుమార్ మంగళవారం మీడియాతో చెప్పడం జరిగింది. పరీక్షల అనంతరం రోగికి కిడ్నీ జబ్బు ఉందని ఇక్కడ అందుకు అవసరమైన వసతులు లేవని, వెంటనే కిడ్నీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లాలని డయాలసిస్ అవసరం అని చెప్పాను అన్నారు. అవసరమైన వైద్యం అందితే రోగి ఇబ్బందుల నుంచి బయటపడతాడు అని చెప్పినా రోగి బంధువులు వినలేదు అని డాక్టర్ రవి చెబుతున్నారు. రాత్రి రోగిని ఆసుపత్రికి తీసుకు వచ్చినప్పటి నుండి తెల్లవారి ఉదయం 6 గంటల వరకు ఆక్సిజన్ అందించామని చెబుతున్నారు. కిడ్నీ జబ్బుకు సంబంధించి మన దగ్గర వసతులు లేనందున నిబంధనలకు విరుద్ధంగా రోగిని ఇక్కడ ఆసుపత్రిలో ఉంచుకోవడం కుదరదని, హయ్యర్ సెంటర్ కు తీసుకెళ్లాలని 108 కూడా ఏర్పాటు చేస్తానని చెప్పడం జరిగింది అన్నారు. ఎంత చెప్పినా రోగి బంధువులు పట్టించుకోలేదని వాళ్లు రావాలి, వీళు ్ళ రావాలి అంత వరకు ఆక్సిజన్ అందించమని, సెలైన్ ఎక్కించమని నాపై ఒత్తిడి తెచ్చారని రవి డాక్టర్ బాధను వ్యక్తం చేశారు. రోగికి గానీ, రోగి తరపున వచ్చిన వాళ్లకు గానీ ఎలాంటి ఇబ్బంది పెట్టలేదని డాక్టర్ రవి అన్నారు. డిడిఓ నాగలక్ష్మి మాట్లాడుతూ...ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్లకు కొదవలేదని, కిడ్నీ జబ్బుకు సంబంధించి ఎలాంటి వసతులు లేనందున వెంటనే నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వద్దకు తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది అన్నారు. ఈవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి మీద, డాక్టర్ల మీద దుష్ప్రచారం చేయడం, అవగాహన లేకుండా ఇష్టాను సారం రాసి ఇబ్బంది పెట్టడం సరికాదు అన్నారు. డాక్టర్లు తక్కువ ఉన్నప్పటికీ అందరికీ వైద్యం అందించేందుకు మనస్ఫూర్తిగా కృషి చేస్తున్నాం అన్నారు.